నేడు లష్కర్‌లో విద్యుత్ ఉండని ప్రాంతాలు

బేగంపేట్ జనవరి 9: విద్యుత్ మరమ్మతుల కారణంగా జమిస్తాన్‌పూర్, సీతాఫల్‌మండి సబ్ స్టేషన్ల పరిధిలో బుధవారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్యారడైజ్ సర్కిల్ విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

- ఎస్పీ కాలేజ్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు.
- ఎంసీహెచ్ పార్కు పరిధిలో మధ్యాహ్నం 2:30 నుంచి సా యంత్రం 5:30 వరకు.
- మేడిబావి ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు.
- వారాసిగూడ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 నుంచి సా యంత్రం 5:30 గంటల వరకు విద్యుత్ ఉండదు.

సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ కార్యాలయంలో అభయ హస్తం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న దృశ్యాలు.

సమస్యల పరిష్కారం కోసమే 'బస్తీబాట'



సికింద్రాబాద్ పరిధిలో పర్యటిస్తూ స్థానిక సమస్యలు తెలుసుకుంటున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

సికింద్రాబాద్, జనవరి 9 : ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే బస్తీబాట కార్యక్రమం ఉపయోగపడుతుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని సీతాఫల్‌మండి డివిజన్‌లోని పలు బస్తీల్లో పాదయాత్ర చేపట్టి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు కాలనీల్లో ఉన్న సమస్యలను స్థానిక ప్రజలు కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి,రవి ప్రసాద్ గౌడ్, రాచమల్ల కృష్ణమూర్తి, నాగేశ్వర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు అంబాల రాజేశ్వరరావు,

జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

హనుమంతు ముదిరాజ్, గణేష్ ముదిరాజ్ పలువురు కాలనీ అధ్యక్షులు సీనియర్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

బస్తీబాట కార్యక్రమంలో భాగంగా తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్‌ను ఫోన్‌లో ఆదేశించారు. అనంతరం సికింద్రాబాద్ బీజేపీ నాయకుల బృందం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయానికి పంపించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్‌కు అందజేశారు.

మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

వివాహ వ్యవస్థ విశిష్టతను గుర్తించాలి

సికింద్రాబాద్,జనవరి 9 : వివాహ వ్యవస్థ విశిష్టతను గుర్తించి మెలగాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అన్నారు. 'పరిణయం మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్' తెలంగాణ శాఖను తార్నాక డివిజన్ పరిధిలోని శాంతినగర్‌లో ఏర్పాటు చేశారు. ఆ కార్యాలయాన్ని మంగళవారం ఎమ్మెల్యే పద్మారావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అన్నిమతాలకు చెందిన వారికి వివాహ వ్యవస్థపై విశిష్ట స్థానం ఉంటుందన్నారు. మీడియేటర్స్ ద్వారా ఒక్కటైన భార్యాభర్తలు జీవితాంతం సంతోషంగా ఉంటూ వివాహ వ్యవస్థను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు పంజా సమ్మయ్య యాదవ్, కేటీ భవాని, లక్ష్మీపతి, రాజమల్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వద్దు

అవగాహన కల్పిస్తున్న నల్లకుంట ట్రాఫిక్ సీఐ నాగరాజు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 9 : వాహనదారులు తమ వాహనాలను చిన్నపిల్లలకు ఇవ్వకూడదని నల్లకుంట ట్రాఫిక్ సీఐ నాగరాజు సూచించారు. వాహనం నడిపిన మైనర్‌తో పాటు వాహనం యజమానిపై కూడా కేసు నమోదవుతుందన్నారు. మైనర్ల డ్రైవింగ్‌పై తార్నాక చౌరస్తాలో వాహనదారులకు ఏఎస్సై వెంకటేశ్వర్లుతో కలిసి మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మైనర్ డ్రైవింగ్‌తో వారి ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను సైతం ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి తలెత్తుతుందని వివరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పారిశుద్ధ్య కార్మికులకు పీపీఈ కిట్లు పంపిణీ చేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్‌రెడ్డి

చెత్త ఎక్కడపడితే అక్కడ వేయొద్దు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 9 : పారిశుద్ధ్య కార్మికుల రక్షణే .. జీహెచ్ఎంసీ ప్రధాన లక్ష్యమని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి అన్నారు. తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం పారిశుద్ధ్య కార్మికులకు పీపీఈ కిట్లు, వ్యక్తిగత సంరక్షణ సామగ్రిని పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులు ఉదయాన్నే నగరాన్ని అనునిత్యం శుభ్రపరుస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని ప్రశంసించారు. వారికి ప్రజలు సహకరించాలని, చెత్తను డస్ట్ బిన్లలోనే వేయాలని కోరారు. ప్రజలు పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు వారికి మాస్కులు, కొబ్బరి నూనె, షూస్, శానిటైజర్లతో కూడిన కిట్లను వారికి ప్రదానం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవోహెచ్ వెంకటరమణ, శానిటేషన్ సూపర్‌వైజర్లు, జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య లేకుండా కృషి

బస్తీల్లో తరచూ డ్రైనేజీ సమస్య తలెత్తడంతో ఇటీవల మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నూతన పైపులైన్ ఏర్పాటు కోసం రూ.7 లక్షల నిధులను మంజూరు చేశారు. ఆ పనులను చాచా నెహ్రూనగర్ ఫేజ్ – 3లో మంగళవారం బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ త్వరగా డ్రైనేజీ పనులను పూర్తి చేసి స్థానికులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎం బ్రహ్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కే.లక్ష్మీపతి, ఎస్.వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

- బన్సీలాల్‌పేట్, జనవరి 9

ప్రతి ఇంటికి అక్షింతలు చేరాలి

సికింద్రాబాద్,జనవరి 9: అయోధ్య శ్రీరాముడి అక్షింతలను సికింద్రాబాద్ పరిధిలో ప్రతి ఇంటికి చేరేలా నాయకులు,కార్యకర్తలు చూడాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని మేడిబావిలో స్థానిక నాయకులతో కలిసి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, రవిప్రసాద్‌గౌడ్, అంబాల రాజేశ్వర్‌రావు, నగరపు శ్యాం,రాజేశ్‌నాయక్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మేడిబావి బస్తీలో అక్షింతలు పంపిణీ చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

పనులకు శంకుస్థాపన చేస్తున్న బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ

భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

కంటోన్మెంట్,జనవరి 9: కంటోన్మెంట్ మూడో వార్డు అన్నానగర్, ఎన్టీఆర్ విగ్రహం చౌరస్తా కాలనీలో మంగళవారం బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ, మాజీ సభ్యురాలు అనితతో కలిసి భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నిధులతో బోర్డు అభివృద్ధి జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో అధిక నిధులు తీసుకొచ్చి వార్డును మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎన్ శ్రీనివాస్, అరుణ్, ప్రవీణ్, హరి, భాస్కర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధిగావెంకటేశ్ యాదవ్

వెంకటేశ్‌యాదవ్‌కు నియామకపత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 9: స్పోర్ట్స్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎస్ఎస్ఎఫ్) రాష్ట్ర అధికార ప్రతినిధిగా సకుల వెంకటేశ్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు వెంకటేశ్‌యాదవ్‌కు ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చాగంటి రాజేశ్ నియామకపత్రాన్ని అందజేశారు. అనంతరం రాజేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. క్రీడా విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎఫ్ నాయకులు గుండు నాగరాజుగౌడ్, మట్టపల్లి సతీశ్‌గౌడ్, గణేశ్‌నాయక్, ప్రదీప్, రవి, కిరణ్, ప్రవీణ్, బీరప్ప, కళ్యాణ్, అజయ్, తరుణ్ పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు సన్మానం

కంటోన్మెంట్ సంజీవయ్య నగర్‌కు చెందిన 34 మంది అయ్యప్ప స్వాములు వర గురుస్వామి ఆధ్వర్యంలో మంగళవారం బోయిన్‌పల్లి అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ దేవాలయంలో వారిని శాలువాతో సన్మానం చేశారు. అనంతరం స్వాములు శబరికి బయలుదేరారు.

- బొల్లారం,జనవరి 9

రేపు మెగా జాబ్ మేళా

అబిడ్స్, జనవరి 9 : పాతనగరంలోని గుల్జార్ ఫంక్షన్‌హాల్‌లో ఈ నెల 11న ఓల్డ్ సిటీలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు డెక్కన్ బ్లాస్టర్స్ చైర్మన్ మన్నన్‌ఖాన్ ఇంజినీర్ తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మేళా నిర్వహించడం జరుగుతుందని పది నుంచి డిగ్రీ చదివిన వారు అర్హులన్నారు.

పైపులైన్ పనుల పరిశీలన

అంబర్‌పేట, జనవరి 9: బాగ్ అంబర్‌పేట డివిజన్‌లోని మందుల బస్తీలో డ్రైనేజీ పైపులైన్ ప్యాచ్‌వర్క్ పనులను డివిజన్ కార్పొరేటర్ బి. పద్మావెంకటరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్తీవాసులకు ఇబ్బంది కలుగకుండా ప్యాచ్‌వర్క్ పనులు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజు, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, నాయకులు పాల్గొన్నారు.

డీసీ సమావేశం

అంబర్‌పేట, జనవరి 9: అంబర్‌పేట నియోజకవర్గం బూత్ లెవెల్ సూపర్‌వైజర్లతో సర్కిల్ డీసీ మారుతీదివాకర్ మంగళవారం అంబర్‌పేట ఇండోర్ స్టేడియంలో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో ఇళ్లు మారిన వారు, చనిపోయిన వారి వివరాలను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ వై.అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'గాంధీ'లో 'రోటి మేకర్' ప్రారంభం

బన్సీలాల్‌పేట్, జనవరి 9 : గాంధీ దవాఖానలోని ఆధునిక డైట్ కిచెన్‌లో నాలుగు లక్షల వ్యయంతో నూతన 'రోటి మేకర్' యంత్రాన్ని సూపరిండెంటెంట్ డాక్టర్ ఎం.రాజారావు మంగళవారం ప్రారంభించారు. ఎక్కడా లేని విధంగా తొలిసారిగా తమ దవాఖానలో రొట్టెలను చేసే యంత్రాన్ని కొనుగోలు చేశామన్నారు. గంట వ్యవధిలో వెయ్యి రోటీలను తయారుచేసే సామర్థ్యం కలిగిన యంత్ర వినియోగం తక్కువ సమయంలో ఎక్కువ మందికి చపాతీలను అందించేందుకు దోహదపడుతుందని ఆయన తెలిపారు. అనంతరం కిచెన్ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ జయకృష్ణ, డైటీషియన్ డాక్టర్ రమేశ్, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

రోటి మేకర్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న సూపరిండెంటెంట్ డాక్టర్ ఎం.రాజారావు



షేక్ ఫాతిమా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న విద్యార్థి నాయకులు

మైనార్టీ మహిళల విద్యకు కృషి చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 9: మైనార్టీ మహిళల విద్య కోసం పోరాడిన షేక్ ఫాతిమా 193వ జయంతిని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మంగళవారం నిర్వహించారు. పరిశోధక విద్యార్థి రహీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ అక్తర్ అలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఇప్పటికీ మైనార్టీ మహిళలు విద్యకు దూరంగా ఉన్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి మైనార్టీ మహిళలకు విద్య అందేవిధంగా చూడాలని కోరారు. అదేవిధంగా షేక్ ఫాతిమా చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పలాస ఆంజనేయులు గౌడ్, పల్లెర్ల సుధార్, రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్, ఉదయ్, రాజుయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం

అంబర్‌పేట, జనవరి 9: అంబర్‌పేట నియోజకవర్గం, నల్లకుంట డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో కోరంటి చౌరస్తాలో ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం అర్హులైన వారందరికీ ఉజ్వల గ్యాస్ పథకం, ఆధార్ అప్డేట్స్, జనధన్ యోజన దరఖాస్తుల స్వీకరణ, ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్. గౌతంరావు, మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్, కార్పొరేటర్ వై. అమృత, నాయకులు శ్యాంరాజ్, అజయ్‌కుమార్, మధుయాదవ్, మహేందర్, లక్ష్మణ్, కిశోర్, ఈశ్వర్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

మారేడ్‌పల్లి, జనవరి 9: గుర్తు తెలియని వ్యక్తి పట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొట్టడంతో మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లారం బజార్–బొల్లారం రైల్వేస్టేషన్ల మధ్య మంగళవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి (26) పట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి జేబులో దొరికిన గుర్తింపు కార్డు ఆధారంగా మృతుడి పేరు ఎం. దినేష్, కిషాన్‌బాగ్, బహదూర్‌పురా ప్రాంతానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదాల నివారణలో విద్యార్థులే కీలకం

కాచిగూడ, జనవరి 9: వాహనాలు నడిపే విద్యార్థులు ట్రాఫిక్ పోలీసులు సూచించిన రూల్స్ పాటిస్తే ప్రమాదాలు జరుగవని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏసీపీ జి.శంకర్‌రాజు విజ్ఞప్తి చేశారు. బేగంపేట ట్రాఫిక్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో బర్కత్‌పురలోని శ్యామలా దేవి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులకు మంగళవారం ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా శంకర్‌రాజు హాజరై మాట్లాడుతూ.. ప్రమాదాలను నివారించడంలో యువత ముందుకు రావాలని సూచించారు.

సంప్రదాయంగా.. 'గొబ్బెమ్మల పూజ'

సంక్రాంతిని పురస్కరించుకుని సనత్‌నగర్ మోడల్‌కాలనీ పార్కు (బృందావనం)లో గొబ్బెమ్మల పూజను మంగళవారం సాయంత్రం కాలనీ పార్కు ఆవరణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీకి చెందిన నాగమణి, రాజేశ్వరి, శిల్ప, హేమలత, మౌనిక, స్వప్న, పద్మిని, రాజకుమారి పాల్గొన్నారు. - అమీర్‌పేట్, జనవరి 9

పండుగ ప్రాధాన్యతను తెలియజేస్తూ..

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో సంక్రాంతి సంబురాలు వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ ముగ్గుల పోటీలు నిర్వహించి సంక్రాంతి పండుగ ప్రాధాన్యతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీసుధ,సీఆర్డీ.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. - బొల్లారం,జనవరి 9